మనం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్
గురువారం । 15 । జూన్ । 2023 । పేజీలు : 6

rld Blood Dono y
OOD ONATI

నేను పోతా బిడ్డో.. సర్కారు దవాఖానకు..

- ప్రభుత్వాసుపత్రిలో సకల సదుపాయాలు
- మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- రేడియోలజి ల్యాబ్, డయాలసిస్ సెంటర్, కీమో థెరపి కేంద్రాలు ప్రారంభం

ఖమ్మం, జూన్ 14(మనం బ్యూరో) : నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అంటూ ఓ సినీ కవి రాసిన పాట నానుడిని మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైద్య ఆరోగ్య వ్యవస్థలో సమూల మార్పులు తేవడంతో నేను వస్త బిడ్డో సర్కారు దవాఖానకు అని పాడుకునే రోజులు వచ్చాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం వైద్య ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన రేడియోలజి ల్యాబ్, డయాలసిస్ సెంటర్, కీమోథెరపి కేంద్రాలను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్తో కలిసి మంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం సమకూర్చిన న్యూట్రిషన్ కిట్స్ పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఒకప్పుడు ఇదే హాస్పిటల్ లో కనీసం సరిపడు వైద్యులు ఉండేవారు కాదని, స్వల్ప సంఖ్యలో నర్సులు, సిబ్బంది ఉండే వారని, నేడు తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఏ విభాగంకు ఆ విభాగంలో ప్రత్యేక వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది ఉన్నారని ఆయన తెలిపారు. ఒకప్పుడు 250 పడకలలోనే 500 మంది రోగులు, ఒక్కో బెడ్ కు ఇద్దరు 2లో..

ఇక నుంచి బీఆర్ఎస్

కేసీఆర్ అభ్యర్థన మేరకు ఈ మార్పు
లోక్ సభ లో బీఆర్ఎస్ పాత్ర మరింత కీలక
బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు

ఖమ్మం, జూన్ 14(మనం బ్యూరో) : లోక్ సభలో ఇక నుంచి తెలంగాణా రాష్ట్ర సమితి పేరును భారత్ రాష్ట్ర సమితి గా మార్పు చేస్తూ లోక్ సభ సచివాలయం ఉత్తర్వులు ఇచ్చిందని బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ అధ్యక్షులు కె. చంద్రశేఖర్ రావు చేసిన అభ్యర్థన మేరకు భారత ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్ మేరకు ఈ మేరకు ఉత్తర్వులు వెలువడ్డాయని చెప్పారు. తాజా ఆదేశాల మేరకు లోక్ సభలో పార్టీ ఫ్లోర్ లీడర్ గా తాను కొనసాగుతానని నామ వెల్లడించారు. ఇందుకు సంబంధించిన ఆదేశాల ఉత్తర్వు అందిందని నామ చెప్పారు. బలమైన ప్రతి పక్ష పాత్రను లోక్ సభలో బీఆర్ఎస్ పోషిస్తుందని అన్నారు. ప్రజా సమస్యల పరస్కారానికి, లోక్ సభ లో బీఆర్ఎస్ క్రియాశీలకంగా వ్యవరిస్తుందన్నారు. పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ ప్రజల వాణీని గట్టిగా వినిపిస్తుందని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

2 లో

ఘోర రోడ్డు ప్రమాదం

-టెంపో వాహనం బోల్తా
- నలుగురు మృతి
-మృతుల్లో చిన్నారులు

వైన్ షాపుల్లో నో ఫోన్‌పే, గూగుల్ పే

- కరెన్సీ నోట్లుంటేనే మందు
- ఎన్నికలు వస్తున్న తరుణంలో ఇంత కరెన్సీ ఎటుపోతుందో...?
- దాదాపు భద్రాద్రి జిల్లా అంతా అంతే
- బెల్టు షాపుల్లో బార్లలో ఆన్లైన్ పేమెంట్ లు ఒకే

భద్రాద్రి కొత్తగూడెం జూన్ 14 (మనంప్రతినిధి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రభుత్వ లైసెన్స్ తో నడుపుతున్న రిటైల్ వైన్ షాపులలో ఒకటిరెండు మినహా దాదాపు అన్ని వైన్ షాపులలో ఆన్ లైన్ పేమెంట్ లు ఫోన్ పే , గూగుల్ పే, పేటిఎం లాంటివి చెల్లవని చెబుతున్నారు. ఇక్కడ 'ఆన్లైన్ పేమెంట్ లు నడవవు' కాష్ ఉంటేనే మందు ఇస్తాం అని వైన్ షాపుల నిర్వాహకులు కరాఖండిగా చెపుతుండడంతో వినియోగదారులు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు చెపుతున్నారు. ప్రస్తుతం సమాజంలో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే కూరగాయలు అమ్మేవారు మొదలుకొని, టీ స్టాల్, పాన్ షాప్, కిరాణాతోపాటు, సూపర్ మార్కెట్ లు, చివరికి ఆర్టీసీ బస్సులలో కూడా ఆన్లైన్ పేమెంట్ లు నడిపిస్తుంటే ఇక్కడ రిటైల్ వైన్ షాపులలో మాత్రం ఆన్లైన్ పేమెంట్ లు ఒప్పుకోకపోవడం గమనార్హం. వైన్ షాపులలో ముందు కొనుగోలు దారులు ఫోన్ పే గూగుల్ పే లాంటి వాటిని ఎందుకు ఏక్సెప్ట్ చేయరని అడిగితే, వినియోగదారులపై గుడ్లురిమి చూస్తూ గొడవలకు దిగుతున్నారని, అసలే వైన్ షాపు ఇక్కడ గొడవ పడితే పరువు పోతుందనే చాలామంది లిక్కర్ వినియోగదారులు కోపాన్ని, బాధను దిగమింగుతన్నట్లు తెలిపారు. కొంచెం ఓపిక తక్కువున్న వినియోగదారులు వాదనకు దిగుతుండడంతో వైన్ షాపుల వద్ద గొడవలవుతన్నమాట వాస్తవం. ఇక్కడ ఎన్ని గొడవలైనా ఎక్సైజ్ శాఖ వారు ఇటువైపు కన్నెత్తి కూడా చూడరని, వారు కేవలం వైన్ షాపుల ప్రయోజనాలను కాపాడటానికే తప్ప వినియోగదారుల పక్షాన నిలిచిన సందర్భం ఒక్కటంటే ఒక్కటి కూడా లేదని చెప్పుకోవచ్చు. ఓ పక్క కేంద్ర ప్రభుత్వం దేశంలో కరెన్సీ వినియోగాన్ని గరిష్ట స్థాయిలో తగ్గించాలని ప్రతి ఒక్కరూ ఆన్లైన్ చెల్లింపులతోనే తమ లావాదేవీలు నిర్వహించాలని ప్రకటనలు గుప్పిస్తున్నా, ఇవన్నీ తమకేమీ పట్టనట్లు వైన్ షాపుల వారు ప్రవర్తిస్తుండడం 2లో..

ఘోర రోడ్డు ప్రమాదం

–టెంపో వాహనం బోల్తా : నలుగురు మృతి

–మృతుల్లో చిన్నారులు

బూర్గంపాడు, జూన్ 15(మనం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల శివారు ఆంధ్రప్రదేశ్– తెలంగాణ సరిహద్దు బుధవారం సాయంత్రం అదుపు తప్పి కిన్నెరసాని బ్రిడ్జి పైనుండి టెంపో ఆటో బోల్తా పడింది. ఇందులో ప్రయాణిస్తున్న ఎనిమిది మందిలో ఆరుగురికి తీవ్ర గాయాలై య్యాయి. అందులో నలుగురు మృతి చెందారు. మరో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉంది. ఏపీలోని ఏలూరు జిల్లా టి–నర్సాపురం మండలంలోని తిరుమలదేవిపేట గ్రామానికి చెందిన భక్తులు భద్రాచల రామయ్యను దర్శించుకుని తిరిగి వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. క్షతగాత్రులను భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా అక్కడ జట్ల దుర్గారావు, పచ్చిపాల శ్రీనివాసరావు లు చికిత్స పొందుతూ మృతి చెందారు. అలాగే బూర్గంపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరో ఇద్దరు చిన్నారులు కూడా మృతి చెందారు. గాయపడిన నరసింహారావు, తిరుమలరావు, నిర్మల, అనూషలు చికిత్స పొందు తున్నారు. సమాచారం అందుకున్న బూర్గం పాడు ఎస్ఐ సంతోష్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

భట్టి ముగింపు సభకు మహిళలు అధిక సంఖ్యలో తరలిరండి

మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య

నేలకొండపల్లి జూన్ 15(మనం న్యూస్) : మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో నేలకొండపల్లి మండల మహిళా అధ్యక్షురాలు రేగూరి వాసవి అద్యక్షతన నాలుగు మండలలా మహిళా అధ్యక్షురాలు కార్యవర్గ సమావేశం నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య పాల్గొని మాట్లాడుతూ.... యూత్ డిక్లరేషన్ 16 సంవత్సరాల నుంచి35 సంవత్సరాల వరకు రాజీవ్ గాంధీ క్విజ్ కాంపిటీషన్ ఈ నెల 22 వరకు ఆన్లైన్ చేసుకోవాలని 23 వ తారీఖున ఆన్లైన్ పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. క్విజ్ పోటీలో గెలుపొందిన నియోజకవర్గంలో మహిళకు స్కూటీ బహుకరణ, ఇందులో యువతను అత్యధిక సంఖ్యలో భాగస్వామ్యం చేయాలని యువతకు పనికొచ్చే అనేక రకమైనటువంటి ప్రశ్నాపత్రాలు అందులో ఉంటాయని అవి యువతకు ఉపయోగపడతాయని తెలియజేశారు,ఈనెల చివరి వారంలో ఖమ్మం జిల్లాలో కి భట్టి విక్రమార్క పాదయాత్ర ప్రవేశ సమయం నుంచి భట్టి పాదయాత్రలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొంటూ అలుపెరుగని అవిశ్రాంత శ్రామికుడు బట్టి విక్రమార్క అడుగులు అడుగు వేస్తూ పెద్ద ఎత్తున మహిళలు తరలిరావాలని కోరారు.మహిళల పై కేసులు పెట్టిన ఘనత టిఆర్ఎస్ పార్టీదని,గాజులు వేసుకున్న మహిళలే టిఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు ఏం చేసిందని మహిళా ఉత్సవాలు టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్నికల కు ముందే గ్రామాల్లో అలజడి సృష్టిస్తున్నారు,అధికారం ఏ ఒక్కరి సొత్తు కాదు,రేపు అధికారం మాకు వస్తుంది,కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేముందు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి యంపీటిసి దోసపాటీ కల్పన,జిల్లా మహిళా కార్యదర్శి ఏలూరి రజిని,బోయిన నాగరాణి, మామిడి సుభద్ర,8వ డివిజన్ అధ్యక్షురాలు పుష్ప, రూరల్ మండల మహిళా అధ్యక్షురాలు సంధ్య, కూసుమంచి మండలం మహిళా అధ్యక్షురాలు బానోతు సుజాత,కొత్తా కరుణ,యం.సుజాత తదితరులు పాల్గొన్నారు..

పేకాట స్థావరంపై దాడి : కేసు నమోదు

ఏన్కూరు, జూన్ 14(మనం న్యూస్): మండల పరిధిలోని సూర్య తండాలో బుధవారం పేకాట స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించారు. ముందస్తు సమాచారం మేరకు ఎస్ఐ బాధావత్ రవి ఆధ్వర్యంలో పోలీసులు పేకాట స్థావరంపై దాడి చేసి ఏడుగురిపై కేసు నమోదు చేశారు. వారి వద్ద నుంచి రూ.3250 నగదు, 4 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

బీసీ కుల వృత్తుల వారు రుణాల కోసం దరఖాస్తులు సమర్పించండి

ఖమ్మం, జూన్ 14(మనం న్యూస్) : వెనుకబడిన తరగతుల (బీ సీ) కు సంబంధించి కులవృత్తులు చేసుకుంటున్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లక్ష రూపాయల రుణం కోసం సత్వరమే దరఖాస్తులు సమర్పించాలని బిసి వెల్ఫేర్ జిల్లా అధికారి జ్యోతి బుధవారం ఒక ప్రకటనలో కోరారు . ఎలాంటి బ్యాంకు లింకేజీ లేకుండా పూర్తిగా 100% శాతం సబ్సిడీతో , బీసీ గ్రూప్ కులవృత్తుల వారికి లక్ష రూపాయలను ఇస్తున్నట్లు తెలిపారు. ఈనెల 20వ తేదీన దరఖాస్తులకు ఆఖరి తేదీగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు అర్హులు దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు .

నేను పోతా బిడ్డో..

(మొదటి పేజీ తరువాయి)

పేషంట్స్ ఉండేవారని ఇవన్నీ తాను స్వయంగా చూడటం జరిగిందని అన్నారు. నేడు తెలంగాణ ప్రభుత్వం వచ్చాక 570 బెడ్స్ కు పెంచుకున్నామని, దీనికి తోడు ప్రత్యేక మాతా శిశు కేంద్రం, ట్రామా కేర్, క్రిటికల్ కేర్ యూనిట్, డయాలసిస్ ఇలా అనేక సేవలు ప్రజలకు అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఆరోగ్య మహిళ పథకం మహిళలకు, కంటి వెలుగు పథకం ద్వారా కొన్ని లక్షల మందికి ఉచిత కంటి పరీక్షలు చేపట్టి లక్షల మందికి కంటి అద్దాలను పంపిణీ చేశామని పేర్కొన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.166 కోట్ల నిధులను ఇప్పటికే కేటాయించగా, 100 ఎంబీబీఎస్ సీట్లతో ఈ విద్యా సంవత్సరం నుండే తరగతులు ప్రారంభం కానున్నాయని, రూ.9 కోట్లతో కళాశాలకు కేటాయించిన పాత కలెక్టరేట్ భవనం ఆధునీకరణ, రూ.3.5 కోట్లతో ఫుట్ ఓవర్ బ్రిడ్జి మంజూరు చేసుకున్నామని మంత్రి వివరించారు. ప్రతి పీహెచ్సీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ప్రధాన ఆసుపత్రికి వచ్చే వారికి 57 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా అందిస్తామని, ఈసీజీ, 2డీ ఈకో, ఎక్స్ రే, అల్ట్రా సౌండ్, మెమొగ్రఫీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. గతంలో వివిధ పరీక్షల కోసం ప్రభుత్వ వైద్యులు ప్రయివేటు ల్యాబ్లకు పంపేవారని కానీ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత అలాంటి పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఏర్పాటు చేస్తున్న టీ డయాగ్నోస్టిక్ హబ్, రేడియోలజీ ల్యాబ్లను ప్రజలు వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక పేద ప్రజలకు అండగా ఉందని, ప్రజలు ప్రయివేటు ఆసుపత్రికి, ప్రయివేటు స్కానింగ్ సెంటర్లకు వెళ్లొద్దన్నారు. ఏ వైద్య పరీక్ష కావాలన్నా ప్రభుత్వ ఆసుపత్రిలోనే పరీక్షలు చేస్తారని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగిందని ఆయన అన్నారు. గర్భిణుల్లో పోష్టికాహార లోపం, రక్తహీనత నివారించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను అందజేయడం శుభ పరిణామం అన్నారు. ఇప్పటికే తొలి విడతలో పలు జిల్లాల్లో గర్భిణులకు అందజేయగా రెండో విడతలో రాష్ట్ర వ్యాప్తంగా గర్భిణులకు కిట్ల పంపిణీలో ఖమ్మం జిల్లాలో కూడా పంపిణీ చేస్తున్నామన్నారు. కొవిడ్ వంటి విపత్కర సమయంలో ప్రైవేట్ దవాఖానలు మూతబడగా, రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించి ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్నదన్నారు. ప్రజలకు ప్రైవేట్లో అందుబాటులో లేని అనేక సదుపాయాలను ప్రభుత్వ దవాఖానాల్లో కల్పిస్తూ వస్తోందని, ఇప్పటికే అన్ని జిల్లా ప్రధాన దవాఖానాల్లో టీ హబ్ సెంటర్లను ఏర్పాటు చేయడంతో నిరుపేదలు పరీక్షలు చేయించుకుంటున్నారన్నారు. డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తులకు అత్యంత ఖరీదైన వైద్యం పూర్తి ఉచితంగా అందుతోందని, పాలియేటివ్ కేర్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు వైద్య సేవలు పొందుతున్నారన్నారు. దీనికి తోడు రేడియాలజీ హబ్ ఏర్పాటు చేయడంతో ఖరీదైన సిటీస్కాన్ , ఎక్రే సేవలు అందుబాటులోకి వచ్చాయని, మాతా శిశు ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుతో ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసవాల సంఖ్య రోజురోజుకూ గణణీయంగా పెరుగుతోందన్నారు. శస్త్ర చికిత్సల విభాగాలన్నింటినీ బలోపేతం చేయడం, పూర్తి స్థాయిలో వైద్యులను నియమించడంతో అన్ని రకాల శస్త్ర చికిత్సలు ఇప్పుడు ప్రభుత్వ దవాఖానాల్లోనే జరుతున్నాయని, ఒక పక్క పీహెచ్సీ, యూహెచ్సీలు ఉండగానే ప్రభుత్వం పల్లె, బస్తీ దవాఖానలు ఏర్పాటు చేసి వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేసిందన్నారు. మహిళలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని పంచాలనే లక్ష్యంతో మార్చి నెలలో ఆరోగ్య మహిళా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా కేంద్రాల్లోని అన్ని దవాఖానాల్లో ప్రత్యేకంగా ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటు చేసి ఆత్యవసర వైద్య సేవల్లో ప్రాణవాయువును అందిస్తున్నమన్నారు. ఒకప్పుడు సర్కారు వైద్యమంటే భయాందోళనలో ఉన్న రోగులు ఇప్పుడు ప్రభుత్వ దవాఖానలకు వచ్చేందుకు ఏమాత్రం సంకోచించకుండా పూర్తి విశ్వాసంతో వైద్యం కోసం వస్తున్నారని పేర్కొన్నారు. చివరి దశలో ఉన్న వృద్ధుల కోసం పాలియేటివ్ కేర్ సెంటర్ను ఏర్పాటు చేశామని, పోషకాహార లోపంతో జన్మించిన నవజాత శిశువుల కోసం ప్రత్యేకంగా డైస్ను అందుబాటులోకి తెచ్చిందని, కరోనా వంటి విపత్కర సమయంలో 250 ప్రత్యేక బెడ్స్ ఏర్పాటు చేసి ప్రత్యేక విభాగంతో వైద్య సేవలు అందించామని గుర్తు చేశారు. అలాంటి సందర్భంలోనే ప్రత్యేకంగా సెంట్రల్ ఆక్సిజన్ ప్లాంట్ను ఏర్పాటు చేసి, ప్రైవేట్ లారీ ట్యాంకర్ ద్వారా ప్రతి రోజూ 5టన్నుల ఆక్సిజన్ ను తెప్పించి దవాఖానాలోని ప్రతి బెడ్కు ఆక్సిజన్ పాయింట్ ఇచ్చి సేవలు అందించిడం జరిగిందని, ప్రతి విభాగంలో శస్త్ర చికిత్సలు నిర్వహించి రోగులను కంటికి రెప్పలా చూసుకుంటున్నామని పేర్కొన్నారు. కొవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో వైద్య సేవలు అందించిన వైద్య సిబ్బందికి శిరసువంచి కృతజ్ఞతలు తెలియజేశారు. కేటిఆర్ పుట్టినరోజు సందర్భంగా గిఫ్ట్–ఏ–స్మైల్ పేరున అత్యవసర అవసరం నిమిత్తం తన సొంత ఖర్చులతో అంబులెన్స్ను కేటాయించినట్లు తెలిపారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో ఇంకా అనేక సేవలు ప్రజలకు అందిస్తామని స్పష్టం చేశారు. జూన్ 14 ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలు సమకూర్చి 57 రకాల వైద్య పరీక్షలు అందిస్తూ అన్ని రకాల వైద్య చికిత్సనందించడం జరుగుతుందన్నారు. క్యాథ్ ల్యాబ్ను ఏర్పాటు చేసి లక్షల రూపాయల ఖర్చయ్యే గుండెసంబంధిత వ్యాధులకు ఉచితంగా వైద్యం అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఈ సంవత్సరం నుండే 100 సీట్లతో వైద్య కళాశాలను ప్రారంభించుకోనున్నామన్నారు. జిల్లాలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రితో పాటు 9 బస్తీ దవాఖానాలు, 161 పల్లె దవాఖానాల ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడం జరుగుతుందన్నారు. రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంలో వంద రోజుల పాటు ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలను పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రేడియాలజీ ల్యాబ్, కీమోథెరపి కేంద్రాల ద్వారా క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు చికిత్సను అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు అయిన బాలింతకు కెసిఆర్ కిట్ అందించే వారమని, గర్భం దాల్చిన మహిళ ఆరోగ్యవంతంగా ఉండేందుకు గర్భం దాల్చిన నాటి నుండే రెండు సార్లు న్యూట్రీషన్ కిట్స్ అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లాలో పని చేస్తున్న ఉత్తమ వైద్యులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు, మెమెంటోలు బహుకరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, డిప్యూటీ మేయర్ ఫాతిమా జొహరా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. మాలతీ, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. రాజేశ్వర రావు, ఆసుపత్రి సూరింటెండెంట్ డా.బి.వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు, వైద్య అధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వైన్ షాపుల్లో నో ఫోన్‌పే, గూగుల్ పే

సంభందింత అధికారులకు తెలిసినప్పటికీ వీరిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

ఎన్నికలు వస్తున్న తరుణంలో ఇంత కరెన్సీ ఎక్కడకు పోతోంది ...?

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొత్తం 88 ప్రభుత్వ లైసెన్స్ పొందిన వైన్ షాపులున్నప్పటికి, ఒక్కో వైన్ షాప్ పరిధిలో వంద బెల్టుషాపులు పైనే ఉంటాయి. అంటే ఒక్కో వైన్ షాపు ఒక్కరోజు సేల్స్ (బెల్ట్ షాపులకు అమ్మే మద్యంతో పాటు, షాపువద్ద రిటైల్ అమ్మకాలు) లక్షల్లోనే ఉంటుందనేది అక్షరసత్యం. అంటే ఒక్క రోజుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సుమారు 20 కోట్ల రూపాయల పైగా కరెన్సీ చేతులు మారి ఒక దగ్గరికే చేరుతోంది. ఇలా ఒకదగ్గరకు చేరిన కరెన్సీ ప్రభుత్వ ఖాతాల్లోకి వెళితే.. ఎవరికి ఏమి నష్టం లేదు. కానీ ఎన్నికల వేళ నోట్లకట్టల అవసరం రాజకీయ నాయకులకు ఎంత అవసరమో తెలియనిది కాదు. ఇలా జిల్లా వైన్ షాపులనుండి వస్తున్న కోట్లాది రూపాయల నోట్లకట్టలు ప్రభుత్వ అధీకృత మద్యం కొనుగోలు కేంద్రానికి నోట్ల కట్టల రూపంగా చేరుతున్నాయా..? లేదా అనేది వాణిజ్య పన్నుల శాఖ, ఆదాయపన్ను శాఖాధికారులు విచారించాల్సి ఉంది. ఇదిలా ఉంటే సామాన్య లిక్కర్ కొనుగోలు దారులకు కరెన్సీ ఉంటేనే మద్యం అమ్ముతాం, ఆన్లైన్ చెల్లింపులు కుదరవు అనే రిటైల్ మద్యం షాపు యజమానులపై సంభందింత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని మద్యం వినియోగదారులు కోరుతున్నారు.

కేసీఆర్ సంక్షేమ పాలనే మనకు శ్రీరామ రక్ష

మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్

వైరా టౌన్, జూన్ 14(మనం న్యూస్) : వైరా మండలంలో బుధవారం వైరా మాజీ శాసనసభ్యులు బాణౌత్ మదన్ లాల్ పర్యటించారు .ఈ సందర్భంగా పలు గ్రామాల్లో పర్యటించిన మదన్ లాల్ కు ప్రజలు అడుగడుగున స్వాగతం పలికారు. గొల్లపూడి గ్రామంలో మేడూరి రామారావు ఇంటి వద్ద జరిగిన తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. మదన్ లాల్ అక్కడ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని కేసీఆర్ ను ముఖ్యమంత్రిగా మూడో సారీ చూసేందుకు ప్రతి ఒక్కరూ పార్టీ ని బలోపేతం చేయాలన్నారు .అనంతరం అష్ణగుర్తి గ్రామంలో జరిగిన గుమ్మ కృష్ణయ్య రాధమ్మ దంపతుల కుమార్తె కొడుకు రక్షిత కార్తీక్ ల పంచుకట్టు ఓణీల వేడుక కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం గుమ్మ వీరప్ప ఇంటికి వెళ్లి వారిని మర్యాదపరంగా కలిశారు. రెబ్బవరం గ్రామం వచ్చిన భాణోత్ మదన్ లాల్ కు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న ప్రజలను ఉద్దేశించి బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తున్నారని దేశంలోని పలు రాష్ట్రాలు కేసీఆర్ సంక్షేమ పాలన వైపు చూస్తున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పెద్ద ఎత్తున ప్రభుత్వం నిర్వహిస్తున్నారని ప్రతి ఇంటికి సంక్షేమ పథకం ప్రతి ఒక్కరికి అండగా ఉండడం తో పాటు అభివృద్ధి నీ ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేస్తున్నారన్నారు. కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ రైతుబంధు ,రైతు బీమా ద,ళిత బంధు పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగమే అభివృద్ధి ధ్యేయంగా పెద్ద ఎత్తున ప్రాజెక్టులు నిర్మించడం జరిగిందని ,ప్రాజెక్టుల నిర్మాణం వల్ల భూగర్భ జలాలు భారీగా పెరిగాయని పెద్ద ఎత్తున రైతులు బోర్లు వేసుకుని పంటలు పండిస్తున్నారు అన్నారు. అనంతరం గ్రామంలోని వివాహ వేడుకలు పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు.. రెబ్బవరం లో దాసరి మహేష్ పరామర్శించారు , ఈ కార్యక్రమంలో మేడూరి రామారావు, మాదినేని దుర్గాప్రసాద్ ,కిలారి కిరణకుమార్,రెబ్బవరం ఉప సర్పంచ్ గుత్తా క్రిష్ణా, గుజ్జర్లపూడి దేవరాజ్, ఆకుల రాజు ,ధరంపూరి శ్రీనివాసరావు, మదర్ సాహెబ్, మెండం కృష్ణంరాజు ,రామకృష్ణ, కోసూరు రామకృష్ణ ,ఓంకార్, మల్లికార్జున, వేల్పుల నారాయణ ,నాగరాజు, నల్లమోతు లక్ష్మీనారాయణ, రేమల్ల నారాయణ ,వేల్పుల శ్రీనివాసరావు, కొమ్ము సైదులు ,సాదం సాయి, ఉపేందర్ ,కొమరనేని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలకు సంకెళ్లు.. టిఆర్ఎస్ ప్రభుత్వ పరాకాష్ట కు నిదర్శనం

సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా జిల్లా కార్యదర్శి గోకినేపల్లి

తిరుమలాయపాలెం, జూన్ 14 (మనం న్యూస్): భువనగిరి జిల్లా లో రాయగిరి గ్రామ అన్నదాతలు ఆర్ ఆర్ ఆర్ కింద పోతున్న తమ భూములకు తగిన నష్టపరిహారం చెల్లించాలని అడిగినందుకు టిఆర్ఎస్ ప్రభుత్వం సంకెళ్లు వేసి కోర్టుకు తీసుకొచ్చి అవమానించడం ప్రభుత్వ, పోలీసుల దుర్మార్గ చర్యలకు పరాకాష్టయనే సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర తీవ్రంగా ఖండించారు. ఈ దుర్మార్గ చర్యకు పాల్పడిన పోలీసు అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అన్నదాతలు తమ న్యాయమైన హక్కుల కోసం మంత్రిని అడిగినందుకు సహించలేక అక్రమంగా అరెస్టు చేయడం, జైళ్ల లో బంధించటం, సంకెళ్లు వేసి అవమానపరచటం టిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక ప్రజా వ్యతిరేక దుర్మార్గ చర్యలకు పరాకాష్టగా నిలుస్తుందని గోకినేపల్లి వెంకటేశ్వరరావు విమర్శించారు. విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే ఆదేశాలతోనే రాయగిరి రైతులపై నమోదు చేసి,అక్రమంగా అరెస్ట్ చేశారని ఆయన ఆరోపించారు. దశాబ్ది సంబరాలు నిర్వహిస్తూ, రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న టిఆర్ఎస్ పాలకులు, భావించి సంఖ్యలు వేయటం, నిరంకుశ పాలనకు నిదర్శనం అనే ఆయన విమర్శించారు. ఆర్ ఆర్ ఆర్ అలైన్మెంట్ మార్చాలని శాంతియుతంగా కలెక్టరేట్ ఎదుట ధర్నాలు చేస్తున్న రైతులపై 9 బైబుల్ కేసులు పెట్టడం ప్రజాస్వామ్యతమన్నారు. ప్రభుత్వం అన్నదాతలపై పెట్టిన కేసులను బేషరతుగా ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఖమ్మంలో గతంలో మిర్చి రైతులకు సంకెళ్లు వేయించిన కెసిఆర్ నేడు రీజనల్ రింగ్ రోడ్డు నిర్వాసిత రైతులకు సంఖ్యలు వేయటం దుర్మార్గమైన చర్య అని, నైజాం పాలన కెసిఆర్ తలపిస్తున్నాడని ఆయన విమర్శించారు. నిర్వాసితులైన రైతులకు న్యాయం చేయాల్సింది పోయి దొంగలు రౌడీల మాదిరిగా బేడీలు వేయడం తప్పుడు విధానమని ఆయన ఆరోపించారు. అన్నదాతల ఆత్మగౌరవానికి భంగం కలిగించిన, జీవించే హక్కును హరింప చేయటానికి పూనుకున్న మంత్రిని, ఎమ్మెల్యేని సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పోలీసు అధికారులు అన్నదాతల పట్ల తప్పుడు వ్యాఖ్యలు చేయడం, వాస్తవాలను మరుగుపరచడానికి పూనుకోవటం సరైనది కాదని ఆయన విమర్శించారు.

శ్రీ సంధ్య మోటార్స్ హీరో షోరూంలో

హీరో ఫ్యాషన్ ప్లస్ గ్రాండ్ లాంచింగ్

మధిర,జూన్ 14(మనం న్యూస్):శ్రీ సంధ్య మోటార్స్ హీరో షోరూం మధిరలో కస్టమర్లు ఎంతగానో మెచ్చిన హీరో ఫ్యాషన్ ప్లస్ వెహికల్ ను మధిర ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ లోల్ల శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు. ప్యాషన్ ప్లస్ అత్యంత ప్రజాదరణ పొంది కస్టమర్లకు బాగా ఇష్టమైన వెహికల్ కావడం వలన హీరో మోటో కార్ప్ ప్యాషన్ ప్లస్ వెహికల్ ను రీ లాంచ్ చేయడం జరిగింది. ప్యాషన్ ప్లస్ వెహికల్ స్థానిక హీరో షోరూం శ్రీ సంధ్య మోటార్స్ లో అందుబాటులో ఉంటాయని సంస్థ అధినేత లక్కిరెడ్డి సుధాకర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ చీఫ్ మేనేజర్ శ్రీనివాస్ తో పాటు ఫీల్ ఆఫీసర్ శ్రీధర్ కస్టమర్లు మరియు మధిర మెకానిక్ యూనియన్ శ్రీ సంధ్య మోటార్స్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మధిర మండల కాంగ్రెస్ నాయకులు

మధిర,జూన్ 14(మనం న్యూస్): ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామంలో మర్రి అర్జున్ పద్మ దంపతుల కుమారుడు రామకృష్ణ త్రివేణిల వివాహ వేడుకకు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమాటి నవీన్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య, మదిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు మర్రి నాగరాజు,తంబళ్ల ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

వివాహ రిసెప్షన్‌కు హాజరైన మాజీ ఎంఎల్‌ఏ చంద్రావతి

వైరా టౌన్, జూన్ 14(మనం న్యూస్) : వైరా మండలం జింకలగూడెం గ్రామం నందు బాలబోయిన వెంకటేశ్వర్లు జానకి దంపతుల కుమారుడు రవితేజ రేణుశ్రీ దంపతుల వివాహ రిసెప్షన్ వేడుకకు మాజీ శాసన సభ్యురాలు డాక్టర్ భానోత్ చంద్రావతి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వైరా పట్టణకేంద్రంలో రేచర్ల రామారావు సత్యం మాతృమూర్తి లక్ష్మి ఇటీవలే ఆకాలమరణం చెందిననారు. బుధవారం వారి స్వగృహంలో పెద్దకర్మ లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

రాజులదేవరపాడు పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

ఎర్రుపాలెం, జూన్ 14 (మనం న్యూస్): మండల పరిధిలోని రాజులదేవరపాడు పాఠశాలలో హెచ్ ఎమ్ దుద్దుకూరు లింగయ్య ఆధ్వర్యంలో బడిబాటలో భాగంగా ఒకటి వ తరగతి విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ఉప్పతల వెంకటనారాయణ,ఉప సర్పంచ్ దుద్దుకూరు సుజాత,మామునూరు మాజీ సర్పంచ్ బండారు నరసింహారావు,దుద్దుకూరు తిరుపతిరావు,ఉపాధ్యాయులు దివ్వల వెంకట శ్రీనివాసరావు, నాగమణి గారు,అంగన్వాడీ టీచర్స్ నాగమణి,విజయలక్ష్మి, మధ్యాహ్నం భోజనం నిర్వాహకులు లక్కిరెడ్డి భవాని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బెస్ట్ ఉమెన్ ఎంప్లాయ్‌గా దుర్గ భవాని

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు
పినపాక నియోజకవర్గం

పినపాక, జూన్ 14(మనం న్యూస్): తెలంగాణ మహిళ సంక్షేమ దినోత్సవం సందర్భంగా పినపాక నియోజకవర్గం లో బెస్ట్ ఉమెన్ ఎంప్లాయ్ గా పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గా భవాని ఎంపికయ్యారు. మణుగూరు లో జరుగుతున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, డిస్టిక్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారుల చేతుల మీదుగా ఈ అవార్డును ఆమె అందుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ అవార్డు రావడం పట్ల తనకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో వైద్య సేవ అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎన్నో సమస్యలతో ఆరోగ్య కేంద్రానికి వచ్చే పేదలకు సేవ చేయడం చాలా సంతృప్తి ఇస్తుందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది, ఆశలు తదితరులు పాల్గొన్నారు

ఎండిపోతున్న మొక్కలు..

సంరక్షణ బాధ్యత మరిచిన కార్యదర్శులు

మధిర, జూన్14(మనం న్యూస్):మధిర నియోజకవర్గం లోని అన్ని గ్రామ పంచాయతీలకు ఒక ట్రాక్టర్ దానికి ఒక ట్యాంకర్ ఉంది. వాటి వల్ల ఉపయోగం మాత్రం ఏమీ లేదు. గ్రామ అవసరాల నిమిత్తం ట్రాక్టరులను పలు కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తూ పారిశుధ్యం, మొక్కలకు నీరు అందించడం, తాగునీటి సమస్య ఏర్పడినప్పుడు ట్యాంకర్ల ద్వారా మంచినీటి ఎద్దడిని నివారించే పనులు గ్రామపంచాయతీ సర్పంచ్, కార్యదర్శులు గ్రామస్థాయిలో నిర్వహించాలి. వృక్షో రక్షిత రక్షితః పర్యావరణ సమతుల్యానికి మానవ మానవుడికి వృక్షాల ప్రాధాన్యత ఎంతో ఉంది. దీనికోసం తెలంగాణ ప్రభుత్వం హరితహారం, పల్లె ప్రగతి వంటి పలు కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో గ్రామ పరిధిలో అనేక మొక్కలు నాటించింది. నాటిన మొక్క లను రక్షించే బాధ్యత ఆయా గ్రామ పంచాయతీలకు అప్పజెప్పింది. ప్రస్తుతం గ్రామ పంచాయతీల పనితీరు కనీసం నాటిన మొక్కలకు నీరందించలేని దినస్థితిలో ఉంది. కొన్ని గ్రామపంచాయతీలకు చెందిన సర్పంచులు కమిషన్ వచ్చే పనులు మాత్రమే నిర్వహిస్తున్నారు. వీటి కోసమని అవసరమైతే పంచాయతీ ట్రాక్టర్ ను సైతంఉపయోగించుకుంటున్నారు కానీ ...గ్రామ పంచాయతీ పరిధిలోని నాటిన మొక్కలకు బాధ్యతగా నీటినందించాల్సిన సర్పంచులు, కార్యదర్శులు వేసవికాలంలో మొక్కలకు నీళ్లు అందించకపోవడంతో ఎండిపోతున్నాయి. ఉన్నతాధికారులు మాత్రం తెలంగాణ దశాబ్ద ఉత్సవాల్లో మునిగి తేలుతున్నారు. గ్రామస్థాయిలో పరిరక్షించవలసిన ఎంపీడీవో, ఈవో ఆర్ డి పర్యవేక్షించే లేకపోవడం వల్ల నీటిని అందించక పలు గ్రామాలలో మొక్కలు వేసవి తాపంతో ఎండిపోతున్నాయి. పలు గ్రామాల్లో ఇప్పటికే లోపించిన పారిశుధ్యం, సిసి రోడ్లు మాత్రమే నిర్మించారు కానీ మరుగు నీరు పోయే పరిస్థితులు లేకపోవడంతో పలు గ్రామాలు దుర్గంధ భరితంగా ఉన్నాయి. కనీసం పారిశుధ్యంలో భాగమైన బ్లీచింగ్ పౌడర్ ను కూడా చెల్లించలేని పరిస్థితుల్లో కొన్ని గ్రామ పంచాయతీలు ఉన్నాయంటే అతిశయోక్తి కాదేమో.. గ్రామాల అభివృద్ధి అంటే సిసి రోడ్ల నిర్మాణం మాత్రమే చేపడితే సరిపోదని దానితో పాటుగా సైడ్ డ్రైనేజీలు, పారిశుధ్యం మొదలైన కార్యక్రమాలను గ్రామాల్లో నిర్వహించాలని నియోజకవర్గంలోని పలు గ్రామాలు ప్రజల కోరుతున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ పరిధిలోని నాటిన మొక్కలు నీళ్లు లేకుండా ఎండిపోతున్న పరిస్థితిని గమనించాలని అలానే పారిశుధ్యం కార్యక్రమాలు నిర్వహించని పలు గ్రామపంచాయతీల పనితీరుపై ఎంపీడీవో చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామపంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

రైతులకు బేడీలు వేసినోళ్లను శిక్షించాలి

కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మొక్కా శేఖర్ గౌడ్

కూసుమంచిలో నిరసన ర్యాలీ.. : అంబేద్కర్ విగ్రహానికి వినతి

కూసుమంచి, జూన్ 14 (మనం న్యూస్) :రైతులంటే సీఎం కేసీఆర్ కు ఇష్టం లేదని, కేవలం కాంట్రాక్టర్లు, కమీషన్ ఇచ్చేవారంటే ఆయనకు అమితమైన ప్రేమ ఉందని, అందుకే రైతుల చేతులకు బేడీలేసి జైలుకు పంపిస్తున్నారని, రైతులకు బేడిలు వేసిన వారిని కఠినంగా శిక్షించాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మొక్కా శేఖర్ గౌడ్ ఆరోపించారు. భువనగిరి జిల్లాలో రైతులకు బేడీలు వేసిన ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కూసుమంచి మండల కిసాన్ కాంగ్రెస్, కూసుమంచి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం కూసుమంచి మండల కేంద్రంలో నల్లబ్యాడ్జిలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జిలను మూతికి కట్టుకుని మౌన నిరసన చేసి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కిసాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మొక్కా శేఖర్ గౌడ్ మాట్లాడుతూ భువనగిరి జిల్లాలో నలుగురు రైతులు యాదగిరి, మల్లేషం, నిఖిల్, బాల నర్సింహులు అనే రైతులు తమ భూములు పోతున్నాయని, అలైన్ మెంట్ మార్చాలని మంత్రి జగదీశ్వర్ రెడ్డిని కోరగా ఆయన బదులీవ్వకపోవడంతో ఆ రైతులు అడ్డుపడ్డారని, దీంతో ఆగ్రహించిన మంత్రి రైతులపై మంత్రి జగద్వీశ్వర్ రెడ్డి అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయించారని అన్నారు. భువనగిరి నుంచి తీసుకెళ్తున్న సమయంలో రైతులకు బేడిలు వేసి తీసుకెళ్లడం దారుణమని అన్నారు. కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే ఖమ్మం జిల్లాలో రైతులకు బేడీలు వేయడం జరిగిందని, అప్పుడు తీవ్రంగా విమ్మర్శలు వచ్చాయని అన్నారు. ఇప్పుడు భువనగిరి జిల్లాలో నలుగురు రైతులకు బేడీలు వేసి ప్రభుత్వం రైతు వ్యతిరేకత చాటుకుందన్నారు. బేడిలు వేసిన రైతులను వెంటనే బేషరత్తుగా వదిలేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల పట్ల, రైతాంగం పట్ల ఎప్పుడు చవితి ప్రేమను చూపిస్తుందన్నారు. రైతు బంధు అంటూ పేదల డబ్బును భూ బకాసురలుకు, అర్థిక వేత్తలకు, వందల ఎకరాల భూస్వాములకు మేలు చేస్తున్నారని తెలిపారు. రైతులకు రుణమాఫీ అమలు చేయకపోగా, ఎరువులు, విత్తనాల ధరలను అమాంతంగా పెంచేశారని, ప్రభుత్వ సబ్సిడీలను రద్దు చేసిందన్నారు. ముఖ్యంగా ధాన్యం, మొక్క జొన్నల కొనుగోలు విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఎంతో నిర్లక్ష్యం వహించిందన్నారు. తద్వారా రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఆ రైతులను కనీసం కాపాడే నాథుడే కరువైయ్యారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ.హాఫీజుద్దీన్, పెంద్ర అంజయ్య, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ శరత్ గౌడ్, ఎండీ. ఖలీమ్, బెల్లంకొండ కిరణ్ కుమార్, మూడుముంతల గంగరాజుయాదవ్, వడ్తియా సైదులునాయక్, మహిళ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు బానోతు వినోద, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి నాగిరెడ్డి రమేష్ రెడ్డి, మండల అధ్యక్షుడు బాదావత్ నరేష్, ఉపాధ్యక్షుడు మాదవ్ రెడ్డి, ప్రధానకార్యదర్శి లచ్చునాయక్, రాంరెడ్డి, పాపారావు తదితరులు హాజరైయ్యారు.

సీఎంఆర్ఎఫ్ పేదల పాలిట వరమే

– బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి

పినపాక, జూన్ 14(మనం న్యూస్): సీఎంఆర్ఎఫ్ చెక్కులు పేదల పాలిట వరం అని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి అన్నారు. బుధవారం గోపాలారావుపేట గ్రామానికి చెందిన కానారప్పు సత్యనారాయణకు సీఎంఆర్ఎఫ్ చెక్కును బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు భవాని శంకర్, సొసైటీ డైరెక్టర్ కొండేరు రాము, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బొలిశెట్టి నరసింహారావు, కటకం గణేష్, ఉప సర్పంచ్ బుస్సి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

రైల్వే ఉద్యోగులకు అవగాహన

సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ మేనేజర్ ఏకే గుప్త

మధిర,జూన్14(మనం న్యూస్):సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ మేనేజర్ అజయ్ కుమార్ గుప్తా బుధవారం మధిర రైల్వే స్టేషన్ ను సందర్శించారు. సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రైల్వే సిబ్బంది అవగాహన కలిగి ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, సౌత్ సెంట్రల్ రైల్వే అభివృద్ధికి ప్రతి ఒక ఉద్యోగి కృషి చేయాలని, పట్టాలు దాటే వారికి కౌన్సిలింగ్ ఇచ్చి రైల్వే ఫుట్ పాత్ పై పట్టాలు దాటే విధంగా, సిగ్నల్స్ ను ప్రతి ఒక్కరు ఫాలో అవుతూ ఒరిస్సా తరహా రైల్వే ప్రమాదాల వారించడంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండాలని ఏకే గుప్త తెలియజేశారు . రైల్వే ఉద్యోగస్తులకు ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయవలసిందిగా వారి కోరారు. రైల్వే పనులు జరుగుతున్నందున కొన్ని రైళ్లు మధుర టేషన్ నందు హాల్టింగ్ లేవని త్వరలోనే హాల్టింగ్ ఏర్పాట్లు చేయనున్నట్లు వారి ఈ సందర్భంగా తెలియజేశారు.

సిపిఎం సీనియర్ నాయకుడు వీరస్వామి మృతి....

నివాళులర్పించిన తమ్మినేని పలువురు నాయకులు...

ఖమ్మం రూరల్, జూన్ 14 (మనం న్యూస్): మండలంలోని తెల్దారుపల్లి గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు లింగంపల్లి వీరస్వామి(70) బుధవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. లింగంపల్లి మృతదేహంపై సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు.ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడారు.లింగంపల్లి వీరస్వామి తన జీవితాంతం ఎర్రజెండా నీడిలోనే బ్రతికారని తెలిపారు.పార్టీపై ఎనలేని ప్రేమను చూపించిన వ్యక్తి లింగంపల్లి అన్నారు.లింగంపల్లి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.మృతునికి భార్య చిన్న సైదమ్మ,ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.కుమారుడు మల్లేశ్వరరావు గత సంవత్సరం సాగర్ కాల్వలో పడి మృతి చెందాడు.వీరస్వామి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు,సీపీఎం పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్,ఆంధ్ర బ్యాంక్ టేకులపల్లి సొసైటీ వైస్ చైర్మన్ తమ్మినేని విజయలక్ష్మి,తెల్దారు పల్లి సర్పంచ్ సిద్దినేని కోటయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు,పొన్నెకంటి సంగయ్య,సిఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పి.మోహన్ రావు,దోనోజు లక్ష్మయ్య,సిపిఎం నాయకులు తమ్మినేని వెంకట్రావు,తమ్మినేని కోటేశ్వరరావు, రంజాన్,యల్లంపల్లి నాగయ్య,జక్కంపూడి కృష్ణ,యర్రా నర్సింహా రావు,రజక సంఘం నాయకులు సత్తెనపల్లి శ్రీను,నెల్లుట్ల వెంకన్న,దొనకొండ ముత్తయ్య,సిరికొండ అప్పారావు,సైదులు,మహిళ సంఘం నాయకురాళ్ళు తమ్మినేని కమలమ్మ,పెండ్యాల సుమతీ, సావిత్రి, వాణి, సైదమ్మ, రాజేశ్వరి, ఉష, తదితరులు ఉన్నారు.

నర్సరీలను పరిశీలించిన డిఆర్డిఏ పిడి

కూసుమంచి జూన్ 14 , (మనం న్యూస్) : దశాబ్ది ఉత్సవంలో భాగంగా కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం, జుజ్జులరావుపేట, మల్లాయి గూడెం, నర్సరీలను డిఆర్డిఏ పిడి విద్య చందన పరిశీలించారు. ఆమె ఎంపీడీవో తదితరులు ఉన్నారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు

వైద్య ఆరోగ్య శాఖ బలోపేతం– అదే సీఎం కేసీఆర్ లక్ష్యం

– ఆరోగ్య దినోత్సవ వేడుకలో ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి

ఖమ్మం రూరల్, జూన్ 14 (మనం న్యూస్): పేదలకు మెరుగైన వైద్య సేవలు అందాలనే సంకల్పంతోనే సీఎం కేసీఆర్ వైద్య ఆరోగ్య శాఖను బలోపేతం చేస్తున్నారని ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు బుధవారం ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం పంచాయతీ పరిధిలోని సత్యనారాయణపురం గ్రామంలో గల రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వైద్య ఆరోగ్య దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రాంగణంలో జ్యోతిని ఏర్పాటు చేయగా ప్రజ్వలన చేశారు. తొలుత వైద్య ఆరోగ్య శాఖ ద్వారా కలిగిన వైద్య సదుపాయాలను గురించి లబ్ధిదారులు తెలియజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రభుత్వ దవాఖానకు వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్యం అందించాల్సిన బాధ్యత వైద్యులు సిబ్బందిపై ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాతనే వైద్య ఆరోగ్య శాఖ బలోపేతం అయ్యిందన్నారు. నాడు సర్కారు దవాఖానాకు వెళ్లాలంటే ప్రజలు భయపడేవారు అని కానీ ఇప్పుడు సర్కారు దవాఖానకు ప్రజలు వెళుతున్నారన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి మెరుగైన సేవలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టడంతో సాధ్యమైందన్నారు. అంతేకాకుండా పేదలకు బస్తీ దవాఖానాల ద్వారా మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. గర్భిణీలు సుఖప్రసవాలు జరిగేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తూ ఆడబిడ్డకు రూ.13వేలు మగ బిడ్డకు రూ. 12వేలు ప్రోత్సాహకాన్ని అందిస్తూనే కెసిఆర్ కిట్టు కూడా ఇస్తున్నట్టు పేర్కొన్నారు. గర్భిణీలకు అంగన్వాడీల ద్వారా పౌష్టికాహారం, కడుపులోని శిశువుకు టీకాలను వేస్తూనే నగదు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. మహిళ గర్భం దాల్చిన నాటి నుంచి పురుడు పోసుకునేవరకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సూపర్ స్పెషాలిటీ వసతులను కల్పించి వ్యాధి నిర్ధారణ పరీక్ష పరికరాలు, ఆపరేషన్ థియేటర్లు, రక్త పరీక్షలు వంటి ఎన్నో మెరుగైన సేవలను అధునాకరించారన్నారు. ప్రభుత్వాసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలకు జాతీయ గుర్తింపు కూడా లభించిందన్నారు. నీతి అయోగ్ 2019 జనవరిలో రూపొందించిన నివేదికలో తెలంగాణ మూడో స్థానంలో నిలిచిందన్నారు. ఆరోగ్యశాఖ సిబ్బంది గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే సుఖప్రసవాలు జరిగేలా వారిని ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలను వివరించాల్సిన బాధ్యత మీ పైనే ఉందన్నారు. అనంతరం వైద్యులను సెలవతో సత్కరించి మెమొంటాలను అందజేశారు అదేవిధంగా న్యూట్రిషన్ కిట్స్ ను లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి దండి సురేష్, ఎంపీపీలు బెల్లం ఉమా వజ్జ రమ్య బానోత్ శ్రీనివాస్ బోడామంగీలాల్ జడ్పీ వైస్ చైర్ పర్సన్ మరికంటి ధనలక్ష్మి జడ్పిటిసి ఎండపల్లి వరప్రసాద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు, సుడా డైరెక్టర్ గూడా సంజీవరెడ్డి, ఏదురాపురం సొసైటీ చైర్మన్ జర్పుల లక్ష్మణ్, మరేమ్మ గుడి చైర్మన్ మట్టా వెంకటేశ్వర్లు, ఆర్ఎస్ఎస్ కన్వీనర్ అక్కినపల్లి వెంకన్న, ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్లు ఇంటూరి శేఖర్, చావా వేణు తదితరులు పాల్గొన్నారు

కిసాన్ కాంగ్రెస్ మండల కమిటీ ఎన్నిక

అధ్యక్షుడిగా బాదావత్ నరేష్ నియామకం

నియామక పత్రాలను అందించిన జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొక్కా శేఖర్

కూసుమంచి, జూన్ 14: (మనం న్యూస్) : కిసాన్ కాంగ్రెస్ మండల నూతన కమిటీని జిల్లా కమిటీ నియామకం చేసింది. ఈ మేరకు సీఎల్పీనేత భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఆదేశాల మేరకు కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మొక్కా శేఖర్ నూతన కమిటీ బాధ్యులకు నియామక పత్రాలను అందజేశారు. కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా మల్లాయిగూడెం గ్రామ పంచాయతీ హట్యతండాకు చెందిన బాదావత్ నరేష్ ను నియమించారు. మండల ఉపాధ్యక్షులుగా పెరికసింగారం గ్రామానికి చెందిన బుస్సా మాదవ్ రెడ్డి, కూసుమంచి గ్రామానికి చెందిన గుండా భూపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిగా లింగరంతండా పంచాయతీ శివారు లచ్చునాయక్, మండల కార్యదర్శిగా కొత్తూరు గ్రామానికి చెందిన లోడిగ వెంకటరమణలను నియామకం చేశారు. ఈ సందర్భంగా వారికి కూసుమంచి మండల కేంద్రంలోని మిని గాంధీభవన్ లో నియామక పత్రాలను జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొక్కా శేఖర్ గౌడ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి నాగిరెడ్డి రమేష్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మొక్కాశేఖర్ గౌడ్ మాట్లాడుతూ పని చేసే ప్రతి ఒక్కరికి పదవులు వర్తిస్తాయన్నారు. రాష్ట్రంలో రైతుల పట్ల, రైతు వ్యతిరేక విధానాలను తెలంగాణ ప్రభుత్వం అవలంబిస్తుందన్నారు. రైతు సమస్యలను తెలుసుకుని, రైతుల సమస్యల పరిష్కారం కోసం నూతన కమిటీ పనిచేయాలని కోరారు. అలాగే ప్రతి గ్రామ పంచాయతీలో కిసాన్ కాంగ్రెస్ కమిటీలను నియమించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండీ.హాఫీజుద్దీన్ మాట్లాడుతూ కిసాన్ కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యులందరికి అభినందనలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం తమ వంతుగా పనిచేయాలని, రాబోయే రోజుల్లో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు పనిచేయాలని డిమాండ్ చేశారు.

మాపై నమ్మకముంచి పదవులిచ్చనవారందరికి ధన్యవాదాలు

మాపై నమ్మకముంచి మాకు పదవులిచ్చిన సీఎల్పీనేత భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మొక్కా శేఖర్, మండల కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. తమపై నమ్మకం పెట్టి పదవులను ఇచ్చినందుకు ఆ నమ్మకాన్ని వమ్ము చేయబోమని స్పష్టం చేశారు. పార్టీ బలోపేతం కోసం పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెండ్ర అంజయ్య, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ శరత్ గౌడ్, ఎండీ. ఖలీమ్, బెల్లంకొండ కిరణ్ కుమార్, మూడుముంతల గంగరాజుయాదవ్, వడ్తియా సైదులునాయక్, మహిళ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు బానోతు వినోద, రాంరెడ్డి, పాపారావు తదితరులు హాజరైయ్యారు.

యం.వి.పాలెంను మరో మండల కేంద్రంగా గుర్తించాలి

అర్హులైన పేదలకు ఇళ్ళు,స్థలాలు కేటాయించండి

కందాళకు వినతిపత్రం అందజేసిన సిపిఎం నాయకులు

ఖమ్మం రూరల్, జూన్ 14 (మనం న్యూస్): ఖమ్మం రూరల్ మండలం సుమారు లక్ష ఓట్లతో పెద్ద మండలంగా ఉన్నదని ఖమ్మం రూరల్ మండలాన్ని రెండుగా విభజించి ఎం.వెంకటయపాలెం ను మరో మండల కేంద్రంగా చేయాలని సిపిఎం నాయకులు బుధవారం ఎం.వెంకటాయపాలెం గ్రామ పర్యటనకు వచ్చిన పాలేరు ఎమ్మెల్యే కందాళఉపేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్ మాట్లాడుతూ జనాభా,విస్తీర్ణం ప్రాతిపదికన ఖమ్మం రూరల్ మండలం పెద్ద మండలంగా ఉన్నదని ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాలన్నా కార్యాలయాలు చాలా దూరంగా ఉన్నాయని,పనుల కోసం వెళ్లిన ప్రజలకు అధికారుల పని ఒత్తిడి వలన ఎక్కువ రోజులు సమయం పడుతుందని మండలాన్ని రెండుగా విభజించి పరిపాలనను సులభంగా చేయాలని కందళాను కోరారు.ఎం.వెంకటయపాలెం గ్రామంలో 40 ఏళ్ల క్రితం ప్రభుత్వం ఇచ్చిన పెంకుటిల్లు శిధిలా వ్యవస్థకు చేరుకున్నాయని వాటి స్థానంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు,గృహ లక్ష్మీ పథకం కింద అర్హులైన పేదలకు ఇళ్ళు కేటాయించాలని కోరారు.దళిత స్మశాన వాటిక రాళ్లతో నిండి ఉందని దాన్ని అభివృద్ధి చేసి ఫెన్సింగ్ చేయాలని ఎమ్మెల్యే ను కోరారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కందళా త్వరలోనే ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు వడ్లమూడి నాగేశ్వరరావు,సిపిఎం శాఖ కార్యదర్శి ఏపూరి వరకుమార్,కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాపిట్ల సత్యనారాయణ,సిపిఎం నాయకులు వడ్లమూడి మల్లయ్య, గుర్రం వెంకన్న,ఏపూరి నాగేశ్వరరావు,మునిగంటి యాదగిరి,జక్కంపూడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ : సిఐ

ఖమ్మం రూరల్, జూన్ 14 (మనం న్యూస్): సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాలను నియంత్రించ వచ్చని, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని సీఐ రాజిరెడ్డి అన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి క్రాస్ రోడ్డు సెంటర్లో ఏర్పాటుచేసిన ఆరు కెమెరాలను ప్రారంభించారు ఈ సందర్భంగా సిఐ రాజిరెడ్డి మాట్లాడుతూ... పోలీసులు సైతం చేదించలేని ఎన్నో క్లిష్టతరమైన కేసులను సీసీ కెమెరాల ద్వారా అతి సులువుగా త్వరితగతిన చేదించడం జరిగిందన్నారు.సీసీ కెమెరాల ఏర్పాటుతో భద్రత, గ్రామీణ ప్రాంతాల్లో నేరాల అదుపు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడానికి దోహద పడతాయన్నారు. పోలీసుల కోరిక మేరకు రూ అరవై వేలు వెచ్చించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేపించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు బైరు హరినాథ్ బాబును అభినందించారు. ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్త్స వెంకటకృష్ణ కాంగ్రెస్ నాయకులు కందుకూరి వెంకటనారాయణ, దగ్గుపాటి మల్లయ్య, లక్ష్మీపతి, గురునాథం, వెంకట రవి, కాలె నాగరాజు తదితరులు పాల్గొన్నారు

బాలికలు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి

ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ చల్లగుల్ల స్పందన

భద్రాచలం, జూన్ 15(మనం న్యూస్) చదువుకునే బాలికలు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు వహించాలని భద్రాచలం పట్టణ ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ చల్లగుల్ల స్పందన సూచించారు. భద్రాచలం పట్టణంలోని గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన ఆరోగ్యం – పరిరక్షణ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తప్పకుండా చక్కని పౌష్టికాహారాన్ని స్వీకరించాలని తెలిపారు. ఆరోగ్య రక్షణ చర్యలు పాటిస్తే విజయవంతంగా విద్యాభ్యాసాన్ని కొనసాగించవచ్చని సూచించారు. సత్యనారాయణపురం పి.హెచ్. సి వైద్యురాలు నవ్య నయనా మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. భద్రాచలం గిరిజన గురుకుల బాలికల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు మాట్లాడుతూ బాలికలకు ఆరోగ్యం పట్ల తగు సూచనలు, సలహాలు అందజేసిన వైద్యులను అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్స్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో మాజీ డివిజన్ అధ్యక్షులు చల్లగుల్ల నాగేశ్వరరావు, కళాశాల అధ్యాపకులు, టీచర్స్, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

యువత అన్ని రంగాలలో రాణించాలి : బానోత్ వెంకట ప్రవీణ్ నాయక్

గార్ల, జూన్ 14 (మనం న్యూస్): క్రీడలు యువతలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయని యువత అన్ని రంగాలలో రాణించాలని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు బానోత్ వెంకట ప్రవీణ్ నాయక్ కోరారు. బుధవారంనాడు గార్ల మండల పరిధిలోని పిన్ని రెడ్డిగూడెం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పోలంపల్లి భిక్షపతి ఆధ్వర్యంలో పి.ఆర్ .జి యూత్ కి వెంకట ప్రవీణ్ నాయక్ క్రికెట్ కిట్టును అందించారు. ఈ కార్యక్రమంలో గార్ల మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు ధనియాకుల రామారావు, పిన్ని రెడ్డిగూడెం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పొలంపల్లి బిక్షపతి, వార్డు మెంబర్ నవీన్, మాసారు సైదులు, యువత నాయకులు శేఖర్, పి.ఆర్.జి యూత్ సభ్యులు సుమన్, వేణు, రాజేష్,సాంబ,నరేష్,మహేష్,భద్రజి తదితరులు పాల్గొన్నారు.

మనం
మహబూబాబాద్

తెలంగాణ రాకతోనే వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు

గిరిజన సంక్షేమం, మహిళా శిశు సంక్షేమ శాఖా సత్యవతి రాథోడ్

మహబూబాబాద్, జూన్ 14 (మనం ప్రతినిధి): తెలంగాణ రాకతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యా వైద్య రంగాలపై ప్రధాన దృష్టి పెట్టారని అందులో భాగంగా వైద్యరంగంలో విప్ల వాత్మక మార్పులు సంభవించినట్లు రాష్ట్ర గిరిజన సంక్షేమం మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో కోటి రూపాయలతో నిర్మించిన డి.ఇ.ఐ.సి బ్లాక్ ను జిల్లా కలెక్టర్ శశాంక, జడ్పీ చైర్మన్ ఆంగోత్ బిందు, పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు, మహబూబాబాద్ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి లతో కలిసి మంత్రి సత్యవతి రాథోడ్ ప్రారంభించారు.అలాగే నాలుగు కోట్లతో నిర్మించిన రేడియోలజీ ల్యాబ్ ను కూడా ప్రారంభించారు.రోగుల బంధువుల కోసం నిర్మించిన విశ్రాంతి షెడ్డును మంత్రి ప్రారంభించారు. అనంతరం మెడికల్ కళాశాలలో నిర్వహించిన సభలో గర్భిణీలకు కేసీఆర్ ప్రవేశపెట్టిన న్యూట్రిషన్ కిట్ పథకాన్ని మంత్రి స్వయంగా అందించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే విద్య వైద్య రంగాలను ప్రక్షాళన చేస్తూ విప్లవాత్మక మార్పులకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. అందులో భాగంగానే నేడు 550 కోట్లతో మెడికల్ కళాశాల నిర్మించుకోవడం మహబూబాబాద్ జిల్లాకే వన్నెతెచ్చిందన్నారు. ముఖ్యమంత్రి ఈ క్షణంలో నా కంటి ముందు ఉంటే సాక్ష్యంగా ప్రణామాలు చేసుకునే దానిని భావో ద్రేకానికి లోనయ్యారు. తమది గిరిజన ప్రాంతం అని నిరక్షరాస్యత అధికంగా ఉన్న ప్రాంతమని అత్యంత నిరుపేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందిస్తున్నామంటే రాష్ట్ర ముఖ్యమంత్రి చలువ దీవెనలు మాకు ఉన్నాయన్నారు. సంపూర్ణ ఆరోగ్య తెలంగాణ సాధనలో భాగంగా రాష్ట్రంలో మహిళలు, శిశువులలో పోషకాహార లోపాన్ని నివారించేందుకు కేసీఆర్ విప్లవాత్మకమైన సంక్షేమ పథకాలను తీసుకువచ్చారని, ఆరోగ్యలక్ష్మి, కేసీఆర్ కిట్తో బాల, బాలికల నిష్పత్తిలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచామన్నారు. మాతా, శిశు మరణాలు తగ్గడం దేశంలోనే తెలంగాణ ఉన్నత స్థానంలో ఉందన్నారు. గత ప్రభుత్వాలు వైద్య ఆరోగ్యం కోసం 4వెల కోట్లు ఖర్చు చేస్తే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 12వేల325 కోట్లఖర్చు చేస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగాడయాలసిస్ బోధకాలకు పెన్షన్ అందిస్తున్నది ఒక్క తెలంగాణ రాష్ట్రమే నన్నారు. 680 వేల మందికి 250 కోట్లతో కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ అందిస్తున్నామన్నారు. గతంలో మహిళలు కానుపులకు వస్తే ఆశలకు 4000 మాత్రమే పొందేవారని నేడు 9 వేలకు పైగా ఇస్తూ వారిని మరింత ప్రోత్సహిస్తున్నామన్నారు. అందుకే ప్రభుత్వ ఆసుపత్రిలో రికార్డు స్థాయిలో నార్మల్ డెలివరీలు పెరిగాయని, ఒకే రోజు 19 ప్రసవాలు జరిపి రికార్డ్ సాధించామని 100% ప్రసవాలు జరుపుతూ మాత శిశు మరణాలు తగ్గించుకున్నామని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ... వైద్య కళాశాల రావడంతో వైద్యులు 181 మంది అందుబాటులో ఉన్నారని అత్యధిక సిబ్బంది వైద్యశాఖ నే అన్నారు.కంటి వెలుగు రెండో విడత నిర్దేశించుకున్న 100 రోజుల గడువు లోపల పూర్తి చేసి ఐదు లక్షలకు పైగా పరీక్షలు నిర్వహించిన ఈ కార్యక్రమంలో నిర్విరామంగా కష్టించి పనిచేసిన వైద్య సిబ్బంది అందరికీ అభినందనలు తెలియజేశారు. 2016లో ఒక సంవత్సరానికి 2700 కాన్పులు జరిగితే ఈ సంవత్సరం 4,600 కాన్పులు చేస్తూ నెలకు 400 తక్కువ కాకుండా కాన్పుల నిర్వహించడం సాధారణ విషయం కాదన్నారు. వైద్య కళాశాలలో 43 కొత్తగా అసిస్టెంట్ ప్రొఫెసర్ లను కేటాయించి ప్రభుత్వం 23 మందిని నియమించడం జరిగిందన్నారు. వైద్యంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో ప్రజలందరూ సర్కారు వైద్యంపైనే మొగ్గు చూపుతున్నారన్నారు. పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత మాట్లాడుతూ ప్రభుత్వ సాధారణ వైద్యశాలలో నిరుపేదలకు ఉచితంగా అందజేస్తున్న 57 పరీక్షలతో పాటు మరిన్ని పరీక్షలు పెంచుతూ 134 పరీక్షలకు చేరుకున్నా మన్నారు. అంబులెన్స్ కొరత లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు.తక్కెలపల్లి రవీందర్రావు మాట్లాడుతూ... మారుతున్న కాలాన్ని కనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం ఎన్నో మార్పులు తీసుకొచ్చిందని ముఖ్యంగా విద్యా వైద్య రంగాలను ప్రక్షాళన చేపట్టిందన్నారు. అందులో భాగంగానే మెడికల్ కళాశాలలో నిర్మించుకోవడం జరిగిందన్నారు. మహబూబాబాద్ శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్ మాట్లాడుతూ... వైద్య కళాశాలను 550 కోట్లతో 40 ఎకరాలలో నిర్మించుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకం జన రంజకంగా కొనసాగుతున్నాయని తెలియజేశారు 50 ఎకరాలలో ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణం కొరకు ప్రతిపాదనలు పంపామన్నారు పట్టణాభివృద్ధి మోడల్ మార్కెట్స్ నిర్మాణాలు వేగవంతంగా ఉందన్నారు. మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కోవిడ్ లో ఆక్సిజన్ కొరత వైద్య అవసరాలను తెలియజేసిందన్నారు. అనంతరం వైద్య సేవలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైన్ కలెక్టర్ పింకేష్ కుమార్ వైస్ చైర్మన్ ఫరిద్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు జిల్లా వైద్యశాఖ అధికారి హరీష్ రాజు కౌన్సిలర్ హరి సింగ్ దశాబ్ది ఉత్సవాల నోడల్ అధికారి సూర్యనారాయణ డాక్టర్లు వైద్య సిబ్బంది ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా పరిశీలన పూర్తి చేస్తాం:కలెక్టర్

మహబూబాబాద్ జూన్ 14 (మనం న్యూస్): ఓటర్ల జాబితా రూపకల్పనకై అందించిన ఫామ్ -6,7,8 లను త్వరితగతిన పర్యవేక్షించి నివేదిక అందజేస్తామని జిల్లా కలెక్టర్ శశాంక నివేదించారు. బుధవారం ఐడిఓసిలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ డిజిపి అంజన్ కుమార్ లు ఓటర్ల జాబితా తుది నివేదికపై చేపడుతున్న పర్యవేక్షణను సంబంధిత జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ... ఫామ్ 6, 7 ,8 నివేదికను త్వరితగతిన అందిస్తామన్నారు. బిఎల్ఓ లతో ఇంటింటి సర్వే చేపట్టామని ప్రతిరోజు 50 నుండి 60 నివాస గృహాలు పూర్తి చేస్తున్నామని జిల్లా స్వీప్ నోడల్ అధికారి ద్వారా ఓటరు నమోదు, ఓటు హక్కు విశిష్టతకు చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్,అదనపు కలెక్టర్ డేవిడ్ ,తొర్రూరు ఆర్ డి ఓ రమేష్, స్వీప్ నోడల్ అధికారి సూర్యనారాయణ, ఎన్నికల విభాగం తాసిల్దార్ రాఘవరెడ్డి మహబూబాబాద్ తాసిల్దార్ ఇమ్మానియేల్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ తోరూర్ వినాయక ఫ్రెండ్స్ సమాజ సేవలు అభినందనీయం

LIONS CLUB
THORRUR VINAYAKA
FRIENDS

తొర్రూరు, జూన్14 (మనం న్యూస్): తొర్రూర్ పట్టణ కేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ లయన్ రీజియన్ చైర్మన్ రేగురి వెంకన్న జన్మదినాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ తోరూర్ వినాయక ఫ్రెండ్స్ వారి ఆధ్వర్యంలో స్థానిక ఎల్ వై ఆర్ గార్డెన్ రోడ్డులో షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత డయాబెటిక్ క్యాంప్ నిర్వహించి వంద మందికి పరీక్షలు చేయించారు. నిరుపేద మహిళలకు చీరలు అందించారు. ఈ తొర్రూర్ లయన్స్ క్లబ్ ఆఫ్ వినాయక ఫ్రెండ్స్ అధ్యక్షులు కందగట్ల సోమశేఖర్ మాట్లాడుతూ తమ క్లబ్ ద్వారా ఎన్నో సమాజ సేవలు చేస్తున్నామని వేసవిలో చలివేంద్రాన్ని ప్రారంభించి చల్లని మంచినీరు మజ్జిగలు అందించామని తెలిపారు. మంచి మంచి సేవ కార్యక్రమాలు చేసి ప్రజల హృదయాల్లో నిలిచిపోవాలన్నదే వారి కోరిక అని తెలిపారు ఈ కార్యక్రమంలో లయన్ రీజియన్ చైర్మన్ రేగూరి వెంకన్న, జోన్ చైర్మన్ ప్రతాపణి వెంకటేశ్వర్లు, లయన్ తమ్మి రమేష్,తొర్రూరు లయన్స్ క్లబ్ ఆఫ్ వినాయక ఫ్రెండ్స్ అధ్యక్షులు లయన్ కందగట్ల సోమశేఖర్, కార్యదర్శి లయన్ రేవూరి శ్రీధర్, కోశాధికారి లయన్ పద్మం యాదగిరి, లయన్ చిలక మారిభాస్కర్, లయన్ కొండ్లె ఉమేష్, లయన్ హీరాధర్, లయన్ శ్రీను, లయన్ మురళి తదితరులు పాల్గొన్నారు